www.vishalabharati.com
epaper:vishalabharati.com
సోమవారం, హైదరాబాద్
30 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## కంటోన్మెంట్ కాంగ్రెస్ లో అసంతృప్తి

- 40 ఏళ్ళు పార్టీకి పనిచేస్తే న్యాయం ఏది
- పార్టీని వీడుతాం అంటూ హెచ్చరిక

**కంటోన్మెంట్ ,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అలజడి రేగింది. టీ కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటన తో ఆశావాహులు రగిలిపోయారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల ప్రకటిచ్చిన తరువాత కొంత మంది పార్టీని వీడితే మరి కొందరు విలేకరుల సమావేశం లో తమ ఆవేదన వ్యక్తం చేశారు.

2



## గాంధీ భవన్ వద్ద 'గాలి' మద్దతుదారుల ఆందోళన

మెదక్ జిల్లా నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ఆవుల రాజిరెడ్డిని మార్చాలంటూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున గాంధీభవన్ కు చేరుకొని ఆందోళన చేశారు. గాంధీ భవనం మెట్లపై కూర్చొని నర్సాపూర్ టికెట్ బీసీలకు ఇవ్వాలని కొవర్టులకు వ్వడం వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

2




## కేసీఆర్ పాలనలో ఉద్యోగాలు తక్కువ...

# బెల్టు షాప్‌లు ఎక్కువ

### కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం

- తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈసారి ఓటు వేద్దాం.
- షాద్ నగర్ కు బిఆర్ఎస్ నుంచి విముక్తి కల్పిద్దాం.
- ధర్మానికి,అధర్మానికి జరుగుతున్న యుద్ధంలో ధర్మం వైపు నిల్చుందాం.
- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్.

**షాద్ నగర్ ,విశాలభారతి:** తెలంగాణలో పదేండ్లయిన పేదల బతుకులు మారలేదని,అవే పెంకుటిల్లు,గుడిసెలే మిగిలినవని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ పాలనలో యువతకు ఉద్యోగాలు తక్కువ, గ్రామాలలో బెల్టు షాప్ లు ఎక్కువయ్యాయని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ లు అన్నారు. ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని భైర్ ఖాన్ పల్లి, మంగలి గూడెం, కొనాయిపల్లి, సంతపూర్, పాటిగడ్డ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ కేసీఆర్ చేతుల్లో బందీ అయిన తెలంగాణను, అలాగే బిఆర్ఎస్ నాయకులనుంచి షాద్ నగర్ ను విముక్తి చేద్దామన్నారు. తెలంగాణ తల్లిని మనం చూడలేదు కాని మన కష్టాలు చూసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మను చూసాం. ఆమె రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైనదని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని వారు అన్నారు.కాంగ్రెస్ లో చేరేవారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఇక మీ బెదిరింపులకు, ఇక మీ బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని అన్నారు.ధర్మానికి,అధర్మానికి జరుగుతున్న యుద్ధంలో ధర్మం వైపు నిల్చోవాలని, కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయమని వారు

..మిగతా | 2 | లో



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

మేడ్చల్, విశాలభారతి : ప్రజలకు ఓటు వజ్రాయుధమని ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఈ విషయంలో ఈనెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శాసనసభ ఎన్నికలకు సంబంధించి మరో నెల రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఓటు హక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఓటరుగా 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదుకు అర్హులేనని రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 31వ తేదీలోగా

..మిగతా | 3 | లో



## మోసపోవద్దు ... గోసపడొద్దు

- అరవై యేండ్లు గోసపడ్డాం, మళ్ళీ ఆ బాధలు రావొద్దు.
- షాద్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్.

5



## ఆరు గ్యారెంటీ పథకాలతో విజయం తథ్యం

- కాంగ్రెస్ పార్టీలో గుండ్ల పోచంపల్లి నేతలు చేరికలు
- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి
- మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాలు తప్ప నియోజకవర్గంకి ఏం చెయ్యాలే

5



## మేడ్చల్ గడ్డ మల్లారెడ్డి అడ్డ

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయం
- స్కాముల పార్టీ కాంగ్రెస్ స్కీముల పార్టీ బిఆర్ఎస్
- దొంగల ముఠా కాంగ్రెస్ పార్టీ చామకూర మల్లారెడ్డి

## నందమూరి నగర్లో బీజేపీ ఎన్నికల ప్రచారం

### గడప గడపకి బీజేపీ అంటూ ఓట్లు అడిగి వైనం



3



## గాంధీ భవన్ వద్ద 'గాలి' మద్దతుదారుల ఆందోళన

**పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునే యత్నం చేసిన నాయకుడు**

**పటాన్ చెరువిశాలభారతి :** మెదక్ జిల్లా నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ఆవుల రాజిరెడ్డిని మార్చాలంటూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున గాంధీభవన్ కు చేరుకొని ఆందోళన చేశారు. గాంధీ భవనం మెట్లపై కూర్చొని నర్సాపూర్ టికెట్ బీసీలకు ఇవ్వాలని కొవర్టులకు వ్వడం వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బచావో కొవర్టుకు హటావో అంటూ నినాదం చేశారు. రాజిరెడ్డికి టికెట్ రద్దు చేయాలని, నర్సాపూర్ లో బీసీ నినాదం బలంగా ఉందని, బీసీ నాయకులు టీపిసిసి ఉపాధ్యక్షులు మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ గాలి అనిల్ కుమార్, టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డిలో ఎవరికి టికెట్ ఇచ్చిన వారిని గెలిపించి రేవంత్ రెడ్డికి గిఫ్టుగా ఇస్తామని అన్నారు. నర్సాపూర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్ పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకునే ప్రయత్నం చేయగా, స్థానికులు ఆపారు. నర్సాపూర్ టికెట్ మార్చకుంటే కాంగ్రెస్ కనుమరుగవుతుందని కార్యకర్తలు హెచ్చరించారు. నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కౌడిపల్లి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, హ త్నూర మండల అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు,వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం ఉదయ్ కుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అంజనేయులు, నాయకులు గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కంటోన్మెంట్ కాంగ్రెస్‌లో అసంతృప్తి

- **40 ఏళ్ళు పార్టీ కి పనిచేస్తే న్యాయం ఏది**
- **పార్టీని వీడుతాం అంటూ హెచ్చరిక**

**కంటోన్మెంట్ ,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అలజడి రేగింది. టీ కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటన తో ఆశావాహులు రగిలిపోయారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల ప్రకటిచ్చిన తరువాత కొంత మంది పార్టీని వీడితే మరి కొందరు విలేకరుల సమావేశం లో తమ ఆవేదన వ్యక్తం చేశారు.తిరుమల గిరి తిరుల ఎంక్లేవ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మోడ డివిజన్ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల ను మార్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ టికెట్ సామాజిక న్యాయం ప్రకారం జరగలేదని అదికాక సర్వే ప్రకారం అంతకన్నా జరగలేదని ఎలాంటి రాజకీయ అనుభవం లేని గద్దర్ తనయురాలు వెన్నెల కి టికెట్ కేటాయించడం ను పై అభ్యంతరం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లుగా ప్రజా క్షేత్రం లో రాజకీయ అనుభవం ఉన్న మాజీ కౌన్సిలర్ తీవ్ర అన్యాయం చేశారాని కాంగ్రెస్ నేతల పై మడిపడ్డారు.ఇప్పటికైనా అధిష్టానం స్పందించి ఎటువంటి రాజకీయ అనుభవం లేని అభ్యర్థి ని తప్పించి జీవకన్ కు న్యాయం చేయాల్ని డిమాండ్ చేశారు.లేదంటే జీవకన్ కు మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ లేదా ఎం ఎల్ సి కానీ ఇస్తామని హామీ ఇస్తే పూర్తి స్థాయి లో కాంగ్రెస్ నేతలుగా అభ్యర్థి వెన్నెలకు మద్దతు తెలుపుతామని లేని పక్షం లో భవిష్యత్తు ను ప్రకటిస్తాయి అని నగేష్ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో అర్వ మాలల ఓటు బ్యాంకు 40శాతం పై చిలుకు ఉన్న వారికీ సమూచిత న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.





## కేసీఆర్ పాలనలో ఉద్యోగాలు తక్కువ ...

# బెల్టు షాప్‌లు ఎక్కువ

**షాద్ నగర్ ,విశాలభారతి:** తెలంగాణలో పదేండ్లయిన పేదల బతుకులు మారలేదని,అవే పెంకుటిల్లు,గుడిసెలే మిగిలినవని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ పాలనలో యువతకు ఉద్యోగాలు తక్కువ, గ్రామాలలో బెల్టు షాప్ లు ఎక్కువయ్యాయని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ లు అన్నారు. ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని భైర్ ఖాన్ పల్లి, మంగలి గూడెం, కొనాయిపల్లి, సంతపూర్, పాటిగడ్డ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ కేసీఆర్ చేతుల్లో బందీ అయిన తెలంగాణను, అలాగే బిఆర్ఎస్ నాయకులనుంచి షాద్ నగర్ ను విముక్తి చేద్దామన్నారు. తెలంగాణ తల్లిని మనం చూడలేదు కాని మన కష్టాలు చూసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మను చూసాం. ఆమె రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైనదని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని వారు అన్నారు.కాంగ్రెస్ లో చేరేవారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఇక మీ బెదిరింపులకు, ఇక మీ బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని అన్నారు.ధర్మానికి,అధర్మానికి జరుగుతున్న యుద్ధంలో ధర్మం వైపు నిల్చోవాలని, కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయమని వారు పిలుపునిచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలుచేస్తామని ఆమె వెల్లడించారు. రైతు భరోసా కింద ఎకరాకు రైతుకు ఏడాదికి రూ.15 వేలు, కౌలు రైతుకూ ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, వరి పంటకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్, సామాన్యులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు వారు వివరించారు. ఆయా కార్యక్రమాలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్,జడ్పీటీసీలు తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి,వెంకట్ ట్రామ్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి,నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్,గూడ వీరేశం,పట్లూరి జగదీశ్వర్,జమ్రుద్ ఖాన్,శ్రీధర్ రెడ్డి,రూప్లా నాయక్, గిరియాదవ్,శ్రీనివాస్ యాదవ్,అల్లం హన్మంత్ రెడ్డి,భాస్కర్ గౌడ్,అనుమగళ్ల రమేష్,రావుల పెంటయ్య,రాఘవేందర్ రావు,మనోహర్ గౌడ్, సురేష్ రెడ్డి కోడూరు రాములు, తైద పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.





## మేడ్చల్ గడ్డ మల్లారెడ్డి అడ్డ

- **వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయం**
- **స్కాముల పార్టీ కాంగ్రెస్ స్కీముల పార్టీ బిఆర్ఎస్**
- **దొంగల ముఠా కాంగ్రెస్ పార్టీ చామకూర మల్లారెడ్డి**

**మేడ్చల్, విశాలభారతి:** వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డులలో భారీ ర్యాలీతో ప్రచార సభను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మల్లారెడ్డికి భారీ గజమాలతో స్వాగతం పలికిన మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ అడ్డా బిఆర్ఎస్ గడ్డ అని అన్నారు. దేశంలో నెంబర్ వన్ సీఎం కేసీఆర్ అని అభివృద్ధిలో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ తెలిపారు. అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రమేనని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ తప్పకుండా వచ్చేది తమ ప్రభుత్వమేనని తెలంగాణలో మరే ప్రభుత్వం రాబోదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే కేవలం 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని అన్నారు. దళితులకు దళిత భీమా, రైతులకు రైతు బీమా, ఆసరా, పింఛన్లు యధావిధిగా అందజేస్తామని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ కూడా రాదని నాకు నేనే పోటీ అని నాకు మేడ్చల్ లో పోటీ లేదని మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అంటేనే స్కాం ల పార్టీ అని దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ కు ఓటేస్తే కర్ణాటకలో మాదిరిగా కరెంటు కోతలు ఉండి పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందని తప్పకుండా ప్రజలందరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నా రెడ్డి నందా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మున్సిపాలిటీ చైర్మన్ మర్రి దీపిక నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నందమూరి నగర్లో బీజేపీ ఎన్నికల ప్రచారం

## గడప గడపకి బీజేపీ అంటూ ఓట్లు అడిగి వైనం

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆరో వార్డ్ లో నందమూరి నగర్ బస్తి లో బీజేపీ నేతలు గడప గడప కి ప్రచారం చేశారు. బీజేపీ హయాంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రపంచ దేశాలు ప్రధాని నరేంద్రమోడీ ని ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం లభించడం విజన్ 2020 యే దానికి కారణం. తెలంగాణ రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ కు ప్రత్యామ్నాయం బాజాపానే అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్ నందమూరి నగర్ యువత తో పంచుకున్నారు. బారాసా ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు కి ఎంతో అన్యాయం చేసిన విషయం అందరికి తెలిసిందే. ఉదాహరణ టీ పి టీ బకాయిలు, సంక్షేమ పథకాలు మంచినీళ్ల వివక్ష వంటి పలు అంశాలు బీ ఆర్ ఎస్ అరాచకాలు వివరిస్తూ ఓటర్లలో చైతన్యం నింపారు. అలాగే బీజేపీ ఆశావాహులు వర్రి తులసి రామ్ విజయ్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ మీ అమూల్యమైన ఓట్ కమలానికి వేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్, కంటోన్మెంట్ ఆశావాహి విజయ్ కుమార్,బీజేపీ సీనియర్ నేత అజయ్ గౌడ్ వార్డ్ ప్రధాన కార్యదర్శి ప్రతీక్ జైన్ ఓబీసీ అధ్యక్షులు ఎం నరేందర్, వార్డ్ బీజేవైఎం అధ్యక్షులు జీ సంతోష్ రెడ్డి, కంటోన్మెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సాయి ప్రసాద్, ఓబీసీ మోర్చా జాయిన్ కన్వీనర్ సంజయ్ ఎం శ్రీకాంత్,ఎం దశరథ్ రెడ్డి,ఎస్ కిషోర్ యాదవ్,బీ కిరణ్, డి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# మురళీమోహన్ రాజుకు జీవిత సాఫల్య పురస్కారం..

**హైదరాబాద్,విశాల భారతి:** ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ ఆధ్వర్యంలో పాండిచ్చేరి లోని శెన్ బాగ హోటల్ కన్వెన్షన్ సెంటర్ లో జాతీయ స్థాయి ఉత్తమ సేవలు అందించిన సమాజ సేవకులకు జీవిత సాపల్య పురస్కార ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, సమాజసేవకులు, రచయిత కె.మురళీమోహన్ రాజు చేస్తున్న సేవల్ని గుర్తిస్తూ "జీవిత సాఫల్య పురస్కారం" పాండిచ్చేరి కేంద్ర కారాగారం జైలు సూపరెండెంట్ వి.భాస్కరన్ చేతుల మీదుగా మురళీమోహన్ రాజు అందుకున్నారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ ఈఅవార్డుతో సమాజం పట్ల నాపైన ఉన్న బాధ్యత ఇంకా పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తానని వివరించారు. ఈకార్యక్రమంలో కన్నడ ఫిల్మ్ డైరెక్టర్,రైటర్ డాక్టర్ గుణవంత మంజు, సేంద్రియ వ్యవసాయ మోటివేటర్ స్పీకర్ సి.రాజేంద్రన్, కర్ణాటక స్వచ్చంద సేవకులు శిలాజ జీవనందన్, ప్రముఖులు టి.శీతలాదేవి, పి.బాలగంగాధరన్, రాజా వేణుగోపాల్, వివిధ రాష్ట్రాల సమాజ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

### 18 సంవత్సరాలు నిండిన

# ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**



**మేడ్చల్, విశాలభారతి :** ప్రజలకు ఓటు వజ్రాయుధమని ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఈ విషయంలో ఈనెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శాసనసభ ఎన్నికలకు సంబంధించి మరో నెల రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఓటు హక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఓటరుగా 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదుకు అర్హులేనని రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 31వ తేదీలోగా నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు అలాగే ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు ప్రారంభమైనట్లయితే నూతన ఓటు దరఖాస్తుకు అవకాశం ఉండదని, వచ్చే నెల మొదటి వారంలో అభ్యర్థుల నామినేషన్లు మొదలవుతుండటంతో ఈ నెల 31వ తేదీ వరకు నూతన ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకునేందుకు చివరి తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగరీత్యా పుట్టిన ఊరుకు దూరంగా ఉంటున్న వ్యక్తులు ఆన్లైన్ విధానంలో నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని...కేంద్ర ఎన్నికల సంఘ వెబ్సైట్ www.nvsp.in. voters.eci.gov.in...,. www..ceotelangana.nic.in అందుబాటులో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే ఉచిత దయల్ నంబర్ 1950కు ఫోన్ చేసినా సమాచారం అందచేస్తారని ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, పేరులో ఏమైనా తప్పులు ఉన్నా ఈ లోపే సరిచేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా ప్రాధాన్యత ఉందని... అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని గౌతమ్ కోరారు.

# 'మోసపోతే... గోసపడతాం'

- 'ప్రజలు విజ్ఞతతో ఓటేయాలి'
- 'ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి'



**తుర్కయంజాల్, విశాలభారతి:** కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, ప్రజలు ఆలోచించి ఓటువేయాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అభ్యర్థించారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాజ్‌రంజిత్ కాలనీలో కమ్మగూడలోని అన్ని కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. 22వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు గుండ్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో తమ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కిషన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, అడగగానే కరెంట్, వాటర్, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించారన్నారు. కిషన్‌రెడ్డికి ఓటు వేసి, బీఆర్ఎస్‌నే గెలిపిస్తామని రాజ్ రంజిత్ కాలనీతో పాటు అన్ని కాలనీల ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు తనకు మరోసారి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ సెగ్మెంట్‌గా తీర్చిదిద్దామన్నారు. రంగారెడ్డి కలెక్టరేట్‌ను కొంగరలో ఏర్పాటు చేసుకున్నామని, ఫాక్స్‌కాన్‌లాంటి ప్రతిష్టాత్మక కంపెనీలు మన దగ్గరకు త్వరలోనే రాబోతున్నాయని అన్నారు. అలాగే ఆర్డీవో ఆఫీసు, ఆర్టీఏ ఆఫీసు, పంచాయతీరాజ్ ఆఫీసు, ఎలక్ట్రిసిటీ డీఈ ఆఫీసును ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుందని ఆక్షేపించారు. కొన్ని పనులకు తీర్మానం చేయకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీగా మారాక ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అప్పట్లో మున్సిపాలిటీ ఏర్పాటుకు కొందరు అడ్డుకున్నారని తెలిపారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని సూచించారు. బీఆర్ఎస్ వల్లే రాష్ట్రాభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. కొందరు నేతలు ఎన్నికలప్పుడే వచ్చి ఓట్లకోసం కాళ్లవేళ్లా పడతారని, అలాంటి వారిని నమ్మొద్దన్నారు. పొరపాటున కాంగ్రెస్ వస్తే తోపుడు బండ్ల దగ్గర నుంచి అందరి దగ్గర మల్‌రెడ్డి బ్రదర్స్ పేరుతో ట్యాక్స్ వసూలు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, కౌన్సిలర్ నారని కవితాశేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, కందాడ ముత్యంరెడ్డి, జక్కా రాంరెడ్డి, కాకుమాను చిన్నయ్య, గుండ్ల రాజిరెడ్డి, తావుల శ్రీనాథ్, రాయబండి వెంకటేశ్ చారి, శ్రీకాంత్‌చారి, గౌని వినోద్‌కుమార్, చింతపల్లి వెంకటయ్య, కళ్లు నర్సిరెడ్డి, గుండ్ల జనార్థన్‌రెడ్డి, షేరిపల్లి మధుసూదన్‌రెడ్డి, గుండ రాములు, నర్కటి యాదయ్య, అలివేలు, సరిత తదితరులు పాల్గొన్నారు.

# 'ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తాం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లుగా ఎన్.భురోనాయక్, ఆర్.శ్రీరాములు నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మల్‌రెడ్డి రంగారెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా తమవంతు ప్రయత్నాలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీపై, నేతలపై బీఆర్ఎస్ శ్రేణులు చేసే తప్పుడు ప్రచారాలను ఎండగడతామన్నారు. తుర్కయంజాల్ ప్రాంతంలో కాంగ్రెస్‌కు అధిక మెజార్టీ వచ్చేలా తమవంతు ప్రయత్నం చేస్తామని భురోనాయక్, శ్రీరాములు నాయక్ అన్నారు.



భురో నాయక్



శ్రీరాములు నాయక్





# రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం

- మంచి పనులు చేశాం మళ్ళీ ఆశీర్వదించండి
- మరింత అభివృద్ధి చేస్తాను
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి విశాల భారతి :** రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం ఖాయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఆశీర్వదించాలని కోరారు.పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అన్నారు. యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రాబోయే ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ,శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు విరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,మహిళ నాయకురాలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 'రంగన్నను గెలిపించుకుంటాం'



**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని, రంగన్న విజయమే లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.రాగ్యానాయక్ అన్నారు. ఆదివారం క్యాంపు ఆఫీసులో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని రాగ్యానాయక్ ఆధ్వర్యంలో ముఖ్య నేతలు కలిశారు. రంగారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తమ గెలుపు ఖాయమని రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రాగ్యానాయక్ మాట్లాడుతూ రంగన్న రాకతో నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు అనివార్యమన్నారు. బీఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని తెలిపారు. కేసీఆర్ హామీలను ప్రజలు విశ్వసించడంలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజలను ఎంతో ఆకర్షిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈనెలరోజులు రంగారెడ్డి గెలుపుకోసం కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్‌నాయక్, దేశ్యానాయక్, రాజునాయక్, మంగ్లానాయక్, డీసీఎం శ్రీను, భోనా నాయక్, శంకర్‌నాయక్, లచ్చునాయక్, దస్రునాయక్, దేసు నాయక్, హన్యానాయక్, మంగ్యానాయక్, వెంకట్‌నాయక్, రామ్‌లాల్, రామునాయక్, తొలిచ్యనాయక్ పాల్గొన్నారు.



# 'బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యమని ఆ పార్టీ యూత్ అధ్యక్షులు కొత్తకుర్మ కార్తీక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తకుర్మ కార్తీక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 230 బూత్ పరిధిలో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ మేనిఫెస్టోను అందజేశారు. కేసీఆర్ సర్కార్ చేపట్టిన సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. 21వ వార్డు పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు తెలియజెప్పారు. కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అశ్విని, సీనియర్ నాయకులు కొంతం యాదిరెడ్డి, జొన్నాడ రాంరెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బొక్క బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మేతరి శంకర్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**వి.జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం మియపూర్ లోని సితార గ్రాండ్ హోటల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ శ్రేణులకు విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ శేరిలింగంపల్లి కో ఆర్డినేటర్ వినయ్ రెడ్డి,రఘునందన్ రెడ్డి,మహిపాల్ యాదవ్, హమీద్ మియా,డివిజన్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్,మహిళ కాంగ్రెస్,మైనారిటీ కాంగ్రెస్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళాకృతి నృత్యాలయా గురువర్యులు భారతి శిష్య బృందంచే ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన చూపరులను ఎంతగానో అలరించింది. అందులో భాగంగా పుష్పాంజలి,ఆనంద నర్తన గణపతిమ్,మామవతు, కట్టెదుర వైకుంఠం ,పలుకే బంగారమయేనా,ఒకపరి కొకపరి,దుర్గే దుర్గే, చిన్ని శిశువు, దేవర్ణమా,డోలాయాం, షణ్ముఖ కౌతం, తోదయ మంగళం మొదలైన అంశాలను కళాకారులు విష్ణుప్రియ, తనిష్క,అధిత్రి, శ్రీనయన, సహస్ర, సంజన లు తమ ప్రదర్శనతో ఎంతగానో ప్రదర్శించి మెప్పించారు.ఈ నేపథ్యంలో కొండాపూర్ లోని 8వ బెటాలియన్ పోలీసుల బ్యాండ్ ప్రదర్శిన ఆద్యంతం ఆకట్టుకుంది.



# వడ్డెరల సమస్యలు పరిష్కరించాలి

- వడ్డెరలకు సీట్లు కేటాయించాలి
- శేరిలింగంపల్లి వడ్డెర జేఏసీ డిమాండ్
- శేరిలింగంపల్లిలో వారి సమస్యలపై వడ్డెర జేఏసి సమావేశం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని వడ్డెరల సమస్యలు పరిష్కరించాలని శేరిలింగంపల్లి వడ్డెర జేఏసీ కమిటీ డిమాండ్ చేశారు.ఈ వడ్డెర జేఏసీ కమిటీ సభ్యులు, వివిధ డివిజన్ల బస్తీల నుండి వడ్డెర నాయకులు పాల్గొని వడ్డెరల సమస్యలపై ఆదివారం శేరిలింగంపల్లిలో సమావేశమై చర్చించారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 30 లక్షల మంది వడ్డెరలు ఉంటారని అన్నారు. గత ప్రభుత్వాలు వడ్డెరలకు సరియైన న్యాయం చేయలేదని,వడ్డెరలకు రాష్ట్రంలో గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో వివిధ పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులుగా వడ్డెరలను గుర్తించాలని, అలాగే వడ్డెరల సమస్యలను గుర్తించి,వాటిని పరిష్కరించేందుకు ముందుండే ఎమ్మెల్యే అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం వడ్డెర జేఏసీ చైర్మన్ పల్లపు యాదయ్య, వైస్ చైర్మన్ ముధంగుల మల్లేష్, కన్వీనర్ ముద్దంగుల తిరుపతి, సలహాదారులు శివరాత్రి యాదయ్య, కో కన్వీనర్స్ కోమ్మరాజుల రవికుమార్, సంపంగి మల్లేష్, వల్లెపు మాధవరావు, కమిటీ సభ్యులు మంజల చందు,ఆలకుంట తిరుపతి, పీట్ల అంబన, ఆలకుంట నరసింహ,మధు, మారుతి, కిషన్, శ్రీను, పల్లన స్వామి,మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్.**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ మైనారిటీ నాయకులు మతీన్ఆధ్వర్యంలో సుమారు 200మంది యువకులు, నాయకులతో కలిసి ఆదివారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమని శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిపాల్ యాదవ్,సయ్యద్ గౌస్,కృష్ణ గౌడ్, నాయిమ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# మోసపోవద్దు ... గోసపడొద్దు

- అరవై యేండ్లు గోసపడ్డాం, మళ్ళీ ఆ బాధలు రావొద్దు.
- షాద్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్.

**షాద్ నగర్‌విశాలభారతి:** ప్రతిపక్షాల అసత్యపు మాటలు నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ 60 ఏళ్ళ పాలనలో ఎంతో గోసపడ్డామని, మళ్ళీ ఆ బాధలు మనకొద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఎలికట్ట,పీర్లగూడ,దొంతికుంట తండా, కందివనం, ఎల్లంపల్లి,మొగిలిగిద్ద, రంగంపల్లి,రాసమళ్ళగూడ, నాగులపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నో కష్టాలు, బాధలు అనుభవించామని అలాంటిది మళ్లీ వారి అసత్యపు మాటలు విని మోసపోదామని ఆయన అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశానికి రోల్ మోడల్ గా తీర్చుదిద్దుకున్నామని, మళ్లీ మీరు దీవించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రాష్ట్రాన్ని,ఇటువర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకు రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశానికి రోల్ మోడల్ గా తీర్చుదిద్దుకున్నామని, మళ్లీ మీరు దీవించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రాష్ట్రాన్ని,ఇటు వర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకురానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

- మైత్రి గ్రౌండ్ నుండి జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ
- మద్దతు ప్రకటించిన కార్మిక యూనియన్, వివిధ రాష్ట్రాల ప్రజలు





**పటాన్ చెరు,విశాలభారతి:** వేలాదిమంది కార్యకర్తలు, వివిధ రాష్ట్రాల ప్రజలు, వివిధ పార్టీల నుండి చేరబోతున్న నాయకులు, కార్యకర్తల హోరుతో పటాన్ చెరు పట్టణం గులాబీమయం అయ్యింది. మైత్రి గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిఎంఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో.. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు పట్టణ సీనియర్ నాయకుడు విజయభాస్కర్ రెడ్డి, కృష్ణ యాదవ్, సంతోష్ యాదవ్, మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, కాజిపల్లి, ముత్తంగి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ములంగా మినీ ఇండియాగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో 29 రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కులం మతం ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అన్ని వర్గాల పండుగలను సమాన స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, బాల్ రెడ్డి, నర్రా బిక్షపతి, వరప్రసాద్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ చారి, సందీప్ షా, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, వివిధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

### వంగేటి ప్రభాకర్ రెడ్డి



**మేడిపల్లి,విశాలభారతి:** ధనిక రాష్ట్రాన్ని కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కే.సీ.ఆర్ కే దక్కిందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని అరికట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని అన్నారు. అవినీతి పాలనను అంతమొందించి,తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం కోసం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.మేడ్చల్ లో బిఆర్ఎస్ అభ్యర్ధి మల్లారెడ్డికి తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్(జంగయ్య యాదవ్ )నీ అత్యధిక మెజారిటీతో గెలిపించి సోనియా గాంధీ రుణం తీసుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఖర్గేకు స్వాగతం పలికిన కాట శ్రీనివాస్ గౌడ్



అతిథిగా హాజరైన మల్లికార్జున్ ఖర్గేకు కాట శ్రీనివాస్ గౌడ్ స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు

**పటాన్ చెరు,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సంగారెడ్డిలో స్వాగతం పలికారు. ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాష్ రెడ్డి అధ్వర్యంలో విజయభేరి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య

# ఆరు గ్యారెంటీ పథకాలతో విజయం తథ్యం

- కాంగ్రెస్ పార్టీలో గుండ్ల పోచంపల్లి నేతలు చేరికలు
- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి
- మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాలు తప్ప నియోజకవర్గంకి ఏం చెయ్యాలే.
- తోటకూర వజ్రష్ యాదవ్





**మేడ్చల్ విశాలభారతి:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ అధ్వర్యంలో వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ బీజేపీ కార్యకర్తలు మేడ్చల్ నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ , రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మట్లాడుతూ కాంగ్రెస్ గ్యారెంటీ ఆరు పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి పై విమర్శలు గుప్పించిన తోటకూర జంగయ్య యాదవ్ నీరుపేదలకి ఉచ్చిత వైద్యం అందించడం రాదు నువ్వోక ఎమ్మెల్యే వా అని ప్రశ్నించారు. స్వీట్లు పంచినట్లు కుటుంబ సబ్యులకు ఊర్లు పంచుతు కుటుంబ సభ్యులు వేరు సామాన్య ప్రజలు వేరా అని ప్రశ్నించారు. మేడ్చల్ ప్రజల ఓట్లు కావాలి కాని వారి బాగోగులు అవసరం లేధా మల్లారెడ్డి. మేడ్చల్ కి డిగ్రీ కాలేజీ తీసుకువచ్చే భాద్యత నాది అని హామీ ఇచ్చిన వజ్రేష్ యాదవ్. మల్లారెడ్డి ని బీఆర్ ఎస్ పార్టీ ని బొందపెట్టడానికి మేడ్చల్ ప్రజలు కంకణం కట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, ప్రధాన కార్యదర్శి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, ఏసీ సెల్ బీసీ సెల్, మహిళా మైనారిటీ సెల్, నాయకులు కార్యకర్తలు మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు బిఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశం

**మేడ్చల్ విశాలభారతి:** నేడు మేడ్చల్ మండల బూత్ కమిటీల సమావేశం నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మండలం కండ్లకోయాలోని నిమ్మల గార్డెన్ లో నిర్వహించే మేడ్చల్ మండల బూత్ కమిటీల సమావేశానికి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఇటివల ఎర్పాటు చేసిన బూత్ కమిటీలతో పాటు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, ఉద్యమ కారులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మండల అధ్యక్షులు దయానంద యాదవ్ కోరారు.